


# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక








సంపుటి: 3 సంచిక: 282 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు బుధవారం, 05 ఆగష్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 282 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR WEDNESDAY, 05 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI




2వ

## తీర ప్రాంత తాగునీటికి
# జల్ జీవన్ భద్రత

నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల వేగం

లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు

రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతి

400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి

నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలిస్తా

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ సమీక్ష




2వ

# రూ.100 కోట్లతో
## కేంద్ర యోగా పరిశోధన సంస్థ ఏర్పాటు ఖాయం

100 పడకల ఆసుపత్రితో

సమగ్ర వైద్య సేవలు..

2028లో ప్రారంభనీస్థలాన్ని పరిశీలించి ఓకే చెప్పిన కేంద్ర బృందం..

మూడు నెలల్లో మౌలిక వసతులు పూర్తి

మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

దేశంలో ఇప్పటికే హర్యానాలోని జజ్జర్, కర్ణాటకలోని నాగమంగళ, అస్సాంలోని డిబ్రూగఢ్ ప్రాంతాల్లో ఇలాంటి సంస్థలు పనిచేస్తున్నాయని, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్, ఒడిశాలోని జట్నీలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంస్థ ఏర్పాటైతే యోగా, ప్రకృతి వైద్య రంగాల్లో పరిశోధన, వైద్య సేవలు, శిక్షణకు రాష్ట్రం జాతీయ స్థాయిలో కీలక కేంద్రంగా ఎదుగుతుందన్నారు




2వ

# పులి కోసం
## ముమ్మర అన్వేషణ

అత్యంత జాగ్రత్తగా అటవీ శాఖ అధికారుల ప్రత్యేక ఆపరేషన్



# దివ్యాంగులకు గుడ్ న్యూస్

వాట్సాప్ ద్వారా సదరం సర్టిఫికెట్ల డౌన్‌లోడ్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దివ్యాంగులకు సదరం సేవలు మరింత చేరువ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా ఈ సేవలను అందించేందుకు చంద్రబాబు సర్కార్ అడుగులు వేసింది. ఈ మేరకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కీలక వివరాలను వెల్లడించింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు ఆర్టీజీఎస్ పేర్కొంది.




2వ

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు రాహుల్‌పై విమర్శలు చేస్తే

ఇలాగే వదిలేస్తారా మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై

కిషన్ రెడ్డి విమర్శలు

# అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం

వివిధ రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పోలవరం లైఫ్ లైన్

ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశా

కేంద్ర సహకారంతో ఎపిని ముందు నిలబెడుతున్నాం

ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం


వైసిపి వదిలేసిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేసి చూపుతున్నాం

గొడ్డలి పార్టీకి నేరాలు తప్ప అభివృద్ధి గురించి పట్టదు

మీడియాతో సిఎం చంద్రబాబు

2వ

గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు.









# కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది

హైదరాబాద్: ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.



2వ

## తెలంగాణలో వర్షాలు పడకుండా
# క్షుద్రపూజలు

మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు

## నగరంలో పెద్ద ఎత్తున
# కల్తీ మసాలాల తయారీ

25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు

కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు

కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం

ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



2వ

## రెండేళ్ల పాలనకు నిండైన అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం.

చాట్రాయి: చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో మంగళవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య ఛ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కలసి రూ 1.93 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనానికి భూమి పూజలు చేసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతన విలేజీ హెల్త్ క్లినిక్ భవనతాళాలను రాష్ట్ర మంత్రులు వైద్యఅధికారులకు అందజేశారు. రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అనంతరం శ్రీ కోదండ రామస్వామి కళ్యాణమండపంలో సభను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సరైన వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించ కూడదనేదే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం వైద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, పేదలు ఆరోగ్యానికి తూట్లు పొడిచారని అన్నారు. శంకుస్థాపన చేసిన ఈ ప్రాథమిక వైద్యశాలను 2027 మార్చి నాటికి పూర్తిచేసి, ప్రజలు వాడుకులోకి తెస్తామని అన్నారు. ఇదే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గత ప్రభుత్వం మూడుసార్లు శంఖుస్థాపనలు, మూడు జీవోలు ఇచ్చారని, కాని ఒక్కరూపాయి నిధులు మంజూరు చెయ్యలేక పోయారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వైద్యదేవాలయంగా రూపుదిద్దుతామని అన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ 1,200 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఆరోగ్య మౌళికవసతులు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, గత రెండేళ్లలో 12 వేలకుపైగా ఆరోగ్య సిబ్బందిని, 3 వేలు మంది వైద్యులు, స్పెషలిస్ట్ వైద్యులు నియామక ప్రక్రియ చేపట్టామని తెలిపారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పూర్తి అయ్యాయని, కొన్ని నిర్మాణ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో రూ 350 కోట్లతో రాష్ట్రంలో ఆయుష్ హాస్పిటల్స్ నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిరుపేద, మధ్యతరగతి కుటుంబానికి ఉచితమైన, నాణ్యమైన ఆరోగ్యసేవలు అందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేకకృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో కన్నా ఓపి, ఇన్ పేషెంట్లు సంఖ్య డబుల్ అయ్యిందని, వైద్యసేవలుపై ప్రజలు సంతృప్తిస్థాయి మరింత పెరిగిందన్నారు. ఐవిఆర్ఎస్ ఫోనుకాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయం గత ప్రభుత్వం ఐదుఏళ్లలో 61 శాతం ఉంటే రెండు ఏళ్లలో కూటమి ప్రభుత్వం 76 శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంవలన నిరుపేదలు వైద్యసేవలు పొంది ఆరోగ్య వంతులుగా విద్య,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం మంచి శుభపరిణామం అన్నారు. ప్రభుత్వవైద్యులు, సిబ్బంది ప్రజలకు మంచి వైద్యసేవలు అందించవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని, అమ్మ జన్మనిస్తే మీరు పునర్జన్మనిస్తారని గుర్తుతెరగాలని కోరారు. సంజీవిని కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 950 మెడికల్ మొబైల్ వ్యాన్లు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రజలకు మూడువేలు విలువచేసే వివిధ రకాలు పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చునని అన్నారు. మూత్రపిండాలు వ్యాధి నుండి ప్రజలను రక్షించేందుకు డయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వేలను చేస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరోగ్య ముందే గుర్తించడం ద్వారా ముందస్తు వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా క్యాన్సర్ వంటి రోగాలను నిరోధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్యపరీక్షలు చేసామని, అవసరమైన వారికి వైద్యసలహాలు మందులను అందజేశామని తెలిపారు. దేశప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యరంగానికి అందించే సహాయములో ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు.

మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ విద్య, వైద్యానికి వేలాదికోట్లు వేచ్చిస్తూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. చాట్రాయి మండలం చనుబండ చరిత్రలో ప్రాథమిక వైద్యశాల భవనం వైద్యదేవాలయంగా రూపుదిద్దు కుంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో నూజివీడు నియోజక వర్గానికి వైద్యరంగానికి రూ 10 కోట్లు వేచ్చించామని అన్నారు. ఎన్నారైలు శ్రీనివాసరావు, శేషగిరిరావు కుటుంబ సభ్యులు ప్రాథమిక వైద్యశాలకు స్థలాన్ని ఇవ్వటం అభినందనీయం అని,ఈ సందర్భంగా వారిని అభినందించారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో 100 ప్రాథమిక వైద్యహాస్పిటల్స్ నిర్మాణాలు చేయటం, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యసేవలు అందించుటకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వైద్యం అందక ఏ ఒక్కరూ మరణం సంభవించ కూడదని కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతతో ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లపాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి ఒకటి నుంచి మూడు వరకు లబ్ది అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. గత ప్రభుత్వం ఐదుఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం రెండు ఏళ్లలో చేసామని అన్నారు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనకు, రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, డిసిహెచ్ఎస్


డా.సి.హెచ్.బేబీకమల, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్.విక్రమ కిషోర్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్చి బర్మా ఫణిబాబు, వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు.

వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

# తీర ప్రాంత తాగునీటికి జల్ జీవన్ భద్రత



మంగళగిరి: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు తీసుకువెళు తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఇన్ టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలపై ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతి వివరాలు ఈ సమీక్షలో పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. 111 ఓఒఆ, 75 ఓఒఆ సామర్థ్యాలతో ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధి కేంద్రాల్లో ఒకటి నిర్మాణ దశలో ఉన్నట్టు వివరించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం రూ.151 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించగా, 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. రెండు పథకాల కింద సుమారు 400 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో గత ఏడాది డిసెంబర్‌లో పశ్చిమ గోదావరి జిల్లా పెరవలిలో రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టాం. రెండు మెగా వాటర్ గ్రిడ్ పథకాల నిర్మాణంలో కీలకమైన ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులన్నీ నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలి.ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లతో నిరంతర పర్యవేక్షణ కేటాయింపుల ప్రక్రియ పూర్తయ్యి నత్తనడకన నడుస్తున్న పనులపై దృష్టి సారించాలి. ముఖ్యంగా పైపు లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్ లో ఉంటే ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. ఆర్ అండ్ బి, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసుకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల ద్వారా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాష్ట్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి. ముఖ్యంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలి. అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దు.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతా. నిర్మాణ పనులకు సంబంధించి నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతామ"న్నారు.

# నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ



హైదరాబాద్: ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు

హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ- ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

అమరావతి: అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు.

లీడర్ షిప్ అనేది ప్రతి పార్టీలో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరుగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశానని వెల్లడించారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించారని.. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. హెచ్ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పేస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వార్డ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్దిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయంపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా

నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు.

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

**మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు**

హైదరాబాద్:బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## పులి కోసం ముమ్మర అన్వేషణ

ఏలూరు: ఏలూరు - రాజమండ్రి - కాకినాడ - చింతూరు - పాపికొండ నేషనల్ పార్క్ ప్రాంతాలలో సంచరిస్తున్న పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీ శాఖ తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర బృందాలతో పాటు, బెంగళూరు నుండి నిపుణుల బృందాన్ని, వార్ధా నుండి 'పీపుల్ ఫర్ యానిమల్స్' బృందాన్ని, అలాగే వివిధ టైగర్ రిజర్వ్ నుండి అనుభవజ్ఞులైన ప్రత్యేక బృందాలను కూడా రంగంలోకి దించారు. మత్తుమందు తుపాకీలతో పులిని బంధించడంలో నైపుణ్యం ఉన్న ఆరుగురు (6) ట్రాంక్విలైజింగ్ షూటర్లను సిద్ధంగా ఉంచారు. ఈ పరిస్థితిని స్వయంగా సమీక్షించేందుకు ఏలూరు జిల్లా అటవీ శాఖాధికారి పి.వి. సందీప్ రెడ్డి, క్షేత్రస్థాయిలో పర్యటించి ఆపరేషన్ను పరిశీలించారు. పులి చాలా చురుగ్గా, చాకచక్యంగా ప్రవర్తిస్తోంది. మానవ సంచారం ఉన్న ప్రాంతాలను, చివరకు ప్రత్యేకంగా అమర్చిన మంచెలను కూడా చాలా తెలివిగా గమనిస్తూ, మనుషులు ఉండే ప్రదేశాలను తప్పించుకుంటూ ప్రయాణిస్తోంది. అయినప్పటికీ, నిపుణుల బృందాలు పక్కా వ్యూహంతో పులిని క్షేమంగా బంధించడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయి. పులి కదలికలు, అది సంచరిస్తున్న ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా వైల్డ్‌లైఫ్ ట్రాకింగ్‌లో ఉపయోగించే వివిధ రకాల అధునాతన శోధన పద్ధతులను స్టార్ ఆకారం పులి చివరగా కనిపించిన ప్రధాన కేంద్ర స్థానం నుండి అన్ని వైపులా వ్యాపించేలా బృందాలను రంగంలోకి దించాం.

ఈ ప్రత్యేక నమూనాలతో పాటు, థర్మల్ డ్రోన్లు, నైట్ విజన్ కెమెరాలు మరియు నిపుణులైన ట్రాకింగ్ టీమ్‌లతో అన్ని రకాల సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నాం. "వలలతో చుట్టూ రక్షణగా ఫెన్సింగ్ వేస్తూ, పులిని నిర్దేశిత మార్గంలోకి డ్రైవ్ చేస్తున్నారు. ప్రతిరోజూ పులి సంచారాన్ని నిరంతరం ట్రాక్ చేస్తూ దర్భగూడెం, పి. రాజవరం, చెల్లావారిగూడెం, ఎ. పోలవరం, అప్పలరాజుగూడెం, సిరివారిగూడెం, రామన్నపాలెం, మడకవారిగూడెం, దాట్లవారిగూడెం, శ్రీరత్నగూడెం సీతాంపేట సమీప గ్రామాల ప్రజలను డప్పు చాటింపులు మైక్ అనౌన్స్‌మెంట్ల ద్వారా అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలు కూడా భయాందోళన చెందకుండా అటవీ శాఖ సూచనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని డిఎఫ్ఓ కోరారు.

## సూపర్ ఎల్నినో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ రైతుకు అవగాహన కలిగించాలి

ఏలూరు: సూపర్ ఎల్నినో కారణంగా వర్షాభావ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో రైతాంగానికి అవగాహన కలిగించి ప్రత్యామ్నాయ పంటలు వేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా సమీక్షా సమావేశం ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ఎల్నినో పరిస్థితులు, వర్షపాతం పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి, 22ఏ మరియు దేవాదాయ శాఖ సంబంధించిన అంశాలు, వరదల పరిస్థితి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్ర భాకర్, పత్సమట్ల ధర్మరాజు లతో కలిసి ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సూపర్ ఎల్నినో కారణంగా జిల్లాలో సాధారణం కన్నా 34 శాతం తక్కువగా వర్షపాతం నమోదైందన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత మెరుగుగా ఉన్నప్పటికీ జిల్లాలోని వర్షాభావ పరిస్థితులు ఉన్న 15 మండలాల్లో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకుని, రైతులకు ఎటువంటి పంట నష్టం కలగకుండా వర్షాభావ పరిసితులపై నియోజకవర్గాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రైతులకు అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు తీసుకొని, పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) కిట్లు అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 66 వేల 293 పిఎండిఎస్ కిట్లు రైతులకు అందించడం జరిగిందని, మరో 35 వేల కిట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు మంత్రి ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు సబ్సిడీ పై విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలోని అర్హులైన ప్రతీ రైతుని పంటల భీమా పథకంలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి, కృష్ణా డెల్టాలలో ముందుగా త్రాగునీటి ప్రాధాన్యత ఇవ్వాలని, శివారు ప్రాంతాలకు సైతం త్రాగునీరు అందేలా చూడాలని, అనంతరం మిగులు జలాలను సాగుకు వినియోగానికి ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, సాగునీటి వినియోగదారుల సంఘాలు ప్రతినిధులతో కలిసి చర్చించి సాగునీటి సరఫరా విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. కాల్వల ద్వారా సాగునీటిని అక్రమంగా మోటార్ల ద్వారా దారిమళ్లించకుండా మండల స్థాయి నిఘా బృందాలు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. గృహాలు మంజూరై, ఇంకా గృహాలు తీసుకోకుండా ఉన్న వారికి గృహాలు రద్దుచేసి, వాటిని అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. మంజూరైన గృహాలు తీసుకోవకుండా తాత్సారం చేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల పరిధిలోని రోడ్లకు మరమ్మతులు చేయాలనీ, గుంతలకు మరమ్మత్తులు చేయాలనీ మంత్రి పంచాయతీరాజ్, రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక

గుంటూరు వార్తలు
బుధవారం, 05 ఆగస్టు 2026

# చట్టాన్ని అతిక్రమిస్తే అరెస్టు చేయరా ? : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** 'ఒక వైపు రైతులను కిడ్నాప్ లు చేసిన వారిని వెనకేసుకొస్తూ, మరో వైపు అన్నదాతలను పరామర్శల పేరిట మోసగించడం ఎంత వరకు సమంజసం జగన్ ? మీ పార్టీ మాజీ ఎమ్మెల్యే ముస్తఫా నిజాయి తీపరుడని డబ్బాలు కొడుతున్నారు. మరి చట్టాలను గౌరవించకుండా ఇష్టమొచ్చినరీతిన ఎలా వ్యవహరించారు ? అధికారంలో ఉన్నప్పుడు తన సోదరుని అరాచకాలను ఎందుకు నిలువరించలేదు. ముస్తఫా కుటుంబం ఆగడాలను నియోజకవర్గ ప్రజలందరూ చూస్తూనే ఉన్నారు. చట్టాన్ని అమలు చేస్తోన్న పోలీసులపై ఆరోపణలు చేయడమేంటి ? చట్టం తన పని తాను చేసుకుపోతుంది' అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా మంగళవారం మన ఇంటికి-మన నసీర్ కార్యక్రమాన్ని స్థానిక డివిజన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.



ఇప్పటి వరకు ఇంట్లో ఎవరికి సంక్షేమ పథకాలు అందాయో ? ఇంకా ఎవరైనా అర్హులకు అందకుండా మిగిలిందా ? వంటి అంశాలపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరికీ పథకాలు చేరువ చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని ప్రాంతాలను సర్వనాశనం చేశారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలకు కొమ్ముకాశారని విమర్శించారు. ఇప్పుడు తప్పులు చేసి కూడా బుకాయిస్తున్నారని, అసలు తప్పు చేయనప్పుడు పారిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కిడ్నాపర్లు, రౌడీలకే జగన్ కొమ్ముకాస్తారని, ప్రజల అవసరాలు మాత్రం గాలికొదిలేస్తారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై అక్రమ కేసులు పెట్టారని గగ్గోలు పెడుతున్నారని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సొంత బాబాయి హత్యను నరకాసురవధ పేరిట దొంగ ప్రచారాలు చేశారని, ఇప్పుడు నియోజకవర్గంలోనూ ఇదే తరహాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధి, సంక్షేమమని స్పష్టం చేశారు. మన్నవ మోహన్ కృష్ణ, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్, దాసరి రాజా మాస్టర్, కన్న, పుట్టా దుర్గ, విజయలక్ష్మి, బొల్లా శ్రీను, పవన్, అబ్దుల్లా, జానీ, గఫార్, వెంకటేష్ ఎంపరాల శ్రీను, హరి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు ఆడుకోవడానికి వీలుగా ప్రత్యేక 'స్పోర్ట్స్ థీమ్' పార్కులు

**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలను పిల్లలు ఆడుకోవడానికి వీలుగా, ప్రత్యేక 'స్పోర్ట్స్ థీమ్' పార్కులుగా అభివృద్ధి చేయనున్నట్లు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. మంగళవారం ఉద్యోగనగర్, వేణుగోపాల్ నగర్, మధురా నగర్, బాపయ్య నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో జిఎంసి ఖాళీ స్థలాలను పరిశీలించి, అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పిల్లలు ఎక్కువగా డిజిటల్ పరికరాలకే పరిమితమవుతున్నారని, వారి శారీరక దారుఢ్యానికి మరియు మానసిక వికాసానికి ఆట స్థలాలు, క్రీడలు ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, వివిధ క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగంలో లేని నగరపాలక సంస్థ స్థలాలను ప్రజలకు మరియు పిల్లలకు ఉపయోగపడేలా సుందరీకరించి, ఒక్కో పార్క్ ఒక్కో థీమ్ తో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే ఆయా స్థలాల గుర్తింపు పూర్తయిందని, ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే వాటిని తొలగించి, బౌండరీలు ఫిక్స్ చేసి, ఇంజినీరింగ్ అధికారులకు అప్పగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నివాసాలకు దూరంగా ఉన్న స్థలాలకు ఫెన్సింగ్ చేసి మొక్కలు నాటి, జిఎంసి బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ వేణుగోపాల్, ఏసిపీ రెహ్మాన్, డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



# మహిళా గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం నిర్వహించిన మహిళా గ్రీవెన్స్ కార్యక్రమంలో మహిళల నుంచి పలు వినతులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు స్థలవివాదాలు, పెన్షన్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల జారీ, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వినతులన్నింటినీ పరిశీలించి సంబంధితశాఖల అధికారులతో సమన్వయం చేసి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలియజేశారు.

# ఏ.ఎన్.యు లో ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అడ్మిషన్లు



**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం రెండేళ్ల రెగ్యులర్ ఈవెనింగ్ ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ కోర్సు బ్రోచర్ను వీసీ గంగాధరరావు మంగళవారం ఆవిష్కరించారు. డిగ్రీతో పాటు రెండేళ్ల పని అనుభవం ఉన్నవారు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అర్హులని తెలిపారు. హెల్త్ కేర్, కార్పొరేట్ ఆస్ప త్రుల విస్తరణతో హాస్పిటల్ మేనేజ్మెంట్ నిపుణులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంబీఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి బట్టు నాగరాజు, ఓఎస్డి ఆచార్య రవి కుమార్, సి డి సి డీన్ ఆచార్య వి.రవికుమార్, డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ చుండి ప్రసాద్, డాక్టర్ సాదిక్ సయ్యద్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఎంహెచ్వో ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కే. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు కిమ్స్ శిఖర హాస్పటల్, గుంటూరు వారు సంయుక్తంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఒకరోజు పునఃచరణ శిక్షణ కార్యక్రమాన్ని ప్రదర్శన పద్ధతి ద్వారా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డా. కే.విజయలక్ష్మి మాట్లాడుతూ, సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దామన్నారు. ఆ దిశగా ఫలితాలు ఇస్తున్న కార్యక్ర మాలను మరింత బలోపేతం చేయవలసినదిగా కోరారు. తల్లిపాలు శిశువుల మరియు చిన్నపిల్లల పోషణకు సుస్థిరమైన పోషణ విధానంను కుటుంబ మరియు సమాజానికి తెలియజేయాలన్నారు. తల్లిపాల సంస్కృతిని రక్షించి, ప్రోత్సహించి మరియు పద్ధతులు మద్దతు ఇచ్చే విధానాలు కార్యక్రమాలను బలోపేతం చేయాలన్నారు. మరియు ప్రభుత్వాలు ఆరోగ్య సమస్యలు సమాజం మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించి తల్లిపాల సంస్కృతికి అనుకూల వాతావరణాన్ని సృష్టించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా డాక్టర్ అనిత స్త్రీల వైద్య నిపుణులు, డాక్టర్ సాహితీ పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు. డా. కే.విజయలక్ష్మి చేతుల మీదగా కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. అన్నపూర్ణ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి, డాక్టర్ సుజాత డిపిఎంఓ ,డాక్టర్ వల్లిక డి ఐ ఓ మరియు డాక్టర్ కృష్ణ ప్రభ కిమ్స్ శిఖర హాస్పటల్ ఉప పర్యవేక్షకురాలు మరియు కార్యాలయ సిబ్బంది, ఆశలు, తల్లులు పాల్గొన్నారు.

# రూ.1.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని, ప్రతి డివిజన్‌లో రూ.10 కోట్లకు తగ్గకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం 33వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా 33వ డివిజన్ బ్రాడిపేట 2/17లోని బండ్లమూడి హనుమాయమ్మ కళాశాల సమీపంలో రూ.77 లక్షల వ్యయంతో 2/17 నుంచి 2/19 వరకు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లక్ష్మీపురం 1వ లైన్ నుంచి పండరిపురం అడ్డరోడ్డు వరకు రూ.42.80 లక్షలతో సీసీ డ్రెయిన్లు, ఆర్సీసీ కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.19 కోట్ల (రూ.119.80 లక్షలు) విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత పదేళ్లలో రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థలు సరైన స్థాయిలో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె పేర్కొన్నారు. గత పాలకులు ప్రజల అవసరాలను కాకుండా రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కొంతమంది వర్గాలకే పరిమితమై అభివృద్ధి పనులుచేపట్టారని విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయక త్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలందరినీ సమానంగా చూస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని తెలిపారు. 33వ డివిజన్‌లో ఇప్పటికే సుమారు రూ.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందించామని, నేడు మరో రూ.1.19 కోట్ల పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. అదనంగా రూ.3 కోట్లకు పైగా పనులు అంచనాల దశ పూర్తి చేసుకుని టెండర్ల కోసం సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రతి డివిజన్‌లో రూ.10 కోట్లకు తగ్గకుండా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కూటమి నాయకులు, ప్రజలు కలిసి ముందుకు సాగుతున్నారని, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోపురి నరేంద్ర, చింతకాయల శివ, వెంకటేష్ యాదవ్, నారాయణ రెడ్డి, గాయత్రి బెహరా, నాగరాజు, గోపి, బైరి కళ్యాణ్, ఉప్పుటూరి పేరయ్య, లక్ష్మి, ద్వారా పుల్లమ్మ, గుర్రం మల్లీశ్వరి, నిమ్మల ప్రశాంత్, కుంటా గోపి,దొంతి చంద్ర శేఖర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కోడి పందేలపై టాస్కోఫోర్స్ దాడి.. పుంజులు బైక్లు స్వాధీనం

**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి వీఐపీ రోడ్, కావేరినగర్ 3వ లైన్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆకస్మికదాడి నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన నిర్వాహకులు, జూదరులు పరారయ్యారు. ఘటనా స్థలం నుంచి 2 పందెం పుంజులు, 4ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నగరంపాలెం పోలీసులకు అప్పగించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

## నీతి నిజాయతీకి వెంకటకృష్ణారావు ప్రతీక : ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** రాజకీయాల్లో నీతి, నిజాయితీకి మాజీ మంత్రి వెంకటకృష్ణారావు ప్రతీకగా నిలిచారని గుంటూరు ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు. వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఆర్ఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ మల్లికార్జున, స్టాఫ్ పాల్గొన్నారు.

## రైలులో స్వచ్ఛతా తనిఖీ నిర్వహించిన డిఆర్ఎం



**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి :** స్వచ్ఛతా అభియాన్లో భాగంగా 17253 నంబర్ రైలులో గుంటూరు డివిజన్ అధికారులు సమగ్ర తనిఖీ నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణా సేన్ నేతృత్వంలో అధికారులు ప్రయాణికులతో మమేకమై పరిశుభ్రత, ఇతర సేవలపై అభిప్రాయాలు సేకరించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, సౌలభ్యం అందించేందుకు సేవా ప్రమాణాలను మరింత పటిష్టం చేయాలని అధికారులను డిఆర్ఎం ఆదేశించారు.


## అంగన్వాడీలను సంతృప్త స్థాయిలో నిర్వహించాలి : జేసీ




**గుంటూరు, 04 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి:** అంగన్వాడీలను సంతృప్త స్థాయిలో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా స్థాయి సమీక్ష కలెక్టరేట్లో మంగళ వారం జరిగింది. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్లో సానుకూల స్పందన పొందేవిధంగా ఎప్పుడూ పనిచేయాలని జేసీ సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా తనిఖీ చేయాలని సీడీపీవో లు, పర్యవేక్షకులను ఆదేశించారు. ఈ సమావేశంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి పి జి ప్రసూన, సిడిపివోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఏడాదంతా శత జయంతి కృష్ణారావుపై ప్రేమకు నిదర్శనం

### ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అంబరాన్ని అంటిన మండలి 101వ జయంతి వేడుకలు కృష్ణారావుకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నాయకులు, అభిమానులు



**అవనిగడ్డ, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** శత జయంతి ఏడాది పొడవునా ప్రతిరోజు వేడుకలు జరిగిన అరుదైన ఘనత కృష్ణారావుకే దక్కిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలో స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు 101వ జయంతి వేడుకలు అంబరాన్ని అంటే స్థాయిలో ఘనంగా జరిగాయి. అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భారీ గజమాలతో ఘననివాళి అర్పించారు. కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీ, మండలి అభిమానులు, కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.
**ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ** శత జయంతి వేడుకల్లో కృష్ణారావు అందరివాడిగా, అన్ని పార్టీల నివాళులు అందుకున్నారని తెలిపారు. ప్రప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా దేశ విదేశాల్లో తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చిన కృష్ణారావు సదా స్మరణీయులుగా నిలిచారన్నారు. తెలుగు భాషకు కృష్ణారావు చేసిన సేవకు గుర్తింపుగా రాష్ట్ర ముఖ్యమంత్రి శత జయంతి వేడుకల ప్రారంభంలో కృష్ణారావు పేరును రాష్ట్ర ప్రభుత్వ అధికార భాషా సంఘానికి పెట్టి వారి పేరుకు శాశ్వతత్వం చేకూర్చారన్నారు. తాజాగా మండలి కృష్ణారావు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలల్లో జయంతి వేడుకలు ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు నిర్ణయాలు సామాన్య విషయం కాదన్నారు. విజయవాడ నడిబొడ్డున కృష్ణారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం కృష్ణారావు సేవలకు లభించిన సముచిత గుర్తింపు అన్నారు. ఈ సందర్భంగా మండలిఅభిమానులు బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. విగ్రహం వద్ద మిఠాయిలు పంచుకున్నారు.
ఈ సందర్భంగా గాజుల పోతురాజు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి పవన్, గ్రామీణ యువజన వికాస సమితి సభ్యులు నున్న వెంకట సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ చిలక శ్రీను, దివి శ్రీను తదితరులు కృష్ణారావు చిత్రపటాలను ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బీజేపీ జిల్లా నాయకులు జీవీ నగరాయులు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, మోర్ల రాంబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, బీజేపీ మండల అధ్యక్షులు ఏడుకొండలు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బండే రాఘవ, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, శత జయంతి సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ ప్రతినిధులు, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, రాజశేఖరస్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), శ్రీ లంకమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు మాదివాడ రత్నారావు, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), యర్రంశెట్టి సుబ్బారావు, శ్రీ లంకమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్లు అన్నపరెడ్డి రామదాసు, యాసం శ్రీరాములు, నీటిసంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, బచ్చుశ్రీహరి, షేక్ బాబావలి, కమ్మిలి సుబ్రహ్మణ్యం, లింగం బాబూరావు, సిద్ధినేని అశోక్ నాయుడు, డేగల రాఘవ, రేపల్లె పిచ్చేశ్వరరావు, గుగ్గిలం శ్యామ్ కుమార్, యలవర్తి ఆది, మండలి సుధీర్, మండలి శివప్రసాద్, గుగ్గిలం శ్యామ్, గుగ్గిలం గాయత్రి, గాంధీ క్షేత్రం ప్రధాన కార్య దర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, అన్నపరెడ్డి నాగ చెంచయ్య, కూరాకుల శివప్రసాద్, ఆకుల సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలి







**రేపల్లె, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** ఆశవర్కర్లకు సంబంధంలేనిపనులు చేయించరాదు అనికోరుతూ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూగా వినతిపత్రాలు రేపల్లె మండలం మోళ్లగుంట,విశ్వేశ్వరం పీహెచ్సీలలో మెడికల్ ఆఫీసర్స్ కి జిల్లాస్థాయిలో ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాలో డీఎంహెచ్వో తో యూనియన్, జూలై 31 తేదీ చర్చించిన క్రింది అంశాలు స్థానికంగా పిహెచ్సి పరిధిలో అమలుచేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించినట్లు సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్. మణిలాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ తర్వాత ఆశ వర్కర్లకు ఆంధ్రరాష్ట్రంలో ఫీల్డ్ లో వివిధ రూపాల్లో పని పెరిగినది తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నారు, కావున రోజువారి పనికి సంబంధించిన ట్రూ డైరీ మినహాయించి మిగిలిన రికార్డులు రద్దుచేయాలి పనిభారం తగ్గించాలి. ఇప్పటికే రాష్ట్రంలో మెడికల్ హెల్త్ కమిషనర్ రికార్డులకు సంబంధించి ఇచ్చినా ఆదేశాలు అమలుచేయాలి, ఫోన్స్ ద్వారా యాప్స్ లో ఆశాలు పనిని, సర్వేలు నమోదు చేస్తున్నారు. కావున బాపట్ల జిల్లాలో కూడా రికార్డుల పని ఒత్తిడి తగ్గించాలి, ఆశావర్కర్లకు సంబంధం లేని ఎన్సిడిసిడి సర్వేలు ఆశవర్కర్సతో చేయంచారాదు, సబ్ సెంటర్స్, సచివాలయాలు, వెల్నెస్ సెంటర్స్ లో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు డ్యూటీలు చేయాలి,రికార్డుల్లో సంతకాలు చేయాలి అని ఆశావర్కర్ల విధి నిర్వహణలో ఎక్కడ లేదు ఆశా వర్కర్లు ఫీల్డ్ లో ఏరియా సర్వేలో మాత్రమే సంబంధిత సేవలు చేయాలని ఉంది కావున బలవంతంగా రికార్డులులో హాజరు సంతకాలు, సబ్ సెంటర్లో డ్యూటీలు ఆశావర్కర్స్ తో చేయించరాదు, ఆశవర్కర్లకు ముఖ్యమైన కుటుంబ అవసరాలు, అనారోగ్యం లాంటి వాటిని దృష్టిలో ఉంచుకొని సెలవులు కేటాయించాలి అని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల. గోపి, మోళ్ళగుంట,విశ్వేశ్వరం పిహెచ్సి ఆశావర్కర్స్ యూనియన్ సిహెచ్. వీరలక్ష్మి, గ్లోరీ, వెంకటేశ్వరమ్మ, నాంచారమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో చేరిన రేపల్లె టీడీపీ సీనియర్ నేత గూడపాటి శ్రీనివాసరావు







**రేపల్లె, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** రేపల్లె నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ నాయక త్వంలో నియోజకవర్గానికి చెందిన సీనియర్ టీడీపీ నేత, ప్రముఖ కాపు నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించగా, పీటానాగమోహన్ కృష్ణను తన తమ్ముడిగా భావించి రాబోయే ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానని శ్రీనివాసరావు స్పష్టంచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 12ఏళ్లుగా టీడీపీలో పని చేసినప్పటికీ అక్కడ కాపులకు తగిన ప్రాధాన్యత, ఆత్మగౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మాభిమానం లేనిచోట ఉండలేకే టీడీపీని వీడనని, త్వరలోనే మరింత మంది నాయకులు ఆ పార్టీ నుంచి బయటకు రావడం ఖాయమని హెచ్చరించారు.

# విధ్యార్ధిని కనబడుట లేదు !



**కొత్తవలస, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన అప్పికొండ కాంతమణి ఎ/శీ అప్పికొండ ఈశ్వరరావు అను ఆమె తనకుమార్తె అప్పికొండ హర్షిని, వయసు 22 సంవత్సరములు పెనగారి వెల్ఫేర్ కాలేజీ లో సెకండ్ ఇయర్ చదువుతున్నట్లుగా ప్రతి రోజు ఉదయం కాలేజీకి 7:30 గంటలకు బయలుదేరి తిరిగి సాయంత్రం 6:30 గంటలకు ఇంటికి వచ్చేదని, అదేవిధంగా తేదీ 3.8.2026 దిన ఉదయం కాలేజీకి వెళ్లిన తన కుమార్తె సాయంత్రం 7:30 గంటలు అయినా ఇంటికి రాకపోయేసరికి తన యొక్క స్నేహితులకు బంధువులకి ఫోన్ చేసి వాకబ్ చేయగా ఎవరికిఆచూకీ తెలియకపోగా, ఆచూకీ నిమిత్తం కొత్తవలస పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయడం తో ఎస్ఐ జోగారావు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలియజేశారు. ఆమె ఇంటి నుండి బయలు దేరినప్పుడు వైట్ టాప్ బ్లూ కలర్ చున్నీ మరియు ప్యాంటు ధరించి ఉంది.
**ఆమె ఎత్తు : 5 అడుగులు, రంగు: తెలుపు కలిగి ఉంది.**

# బాపట్లలో జోరుగా 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారం

**బాపట్ల, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** బాపట్ల పట్టణం లోని 18వ వార్డు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం సమీపంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన "2 ఏళ్ల నమ్మకం -సంక్షేమం, అభివృద్ధి" ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వైభవంగా ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, గత రెండేళ్ల కూటమి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు మరియు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈసందర్భంగా ఆయనస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రెయ, వార్డు ప్రెసిడెంట్ చేజర్ల సతీష్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చాపా సోమయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అల్లం గోపి, పట్టణ ఉపాధ్యక్షుడు యం.యస్. శేషు, జనరల్ సెక్రేటరీ శీలం శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జ్ ఫరీద్ మస్తాన్, క్లస్టర్ ఇన్చార్జ్ కూచిపూడి శ్యాం సుందర్, యూనిట్ ఇన్చార్జ్ బూర్ల రామ సుబ్బారావు, బీజేపి పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, టిడిపి మహిళా నాయకురాలు పల్లం సరోజిని, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సబ్బినేని శ్రీదేవిలతో పాటు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోదీ విజయనగరం జిల్లా పర్యటన విజయవంతం

### అధికారులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**లక్కవరపుకోట, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** ప్రధాని నరేంద్రమోడీ విజయనగరం జిల్లా పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని దిగ్విజయం చేసిన అధికారులకు శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి, వారి భర్త కోళ్ల బాలాజీ అప్పల బాలాజీ రామ్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్.కోట మండలం గోల్డ్ స్టార్ సమీపంలోని బుద్ధ హోమ్స్‌లో నియోజకవర్గ స్థాయి వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక విందు (లంచ్) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధాని పర్యటన అత్యంత విజయవంతంగా ముగియడం వెనుక నియోజకవర్గంలోని ప్రతి శాఖ పాత్ర ఎంతో ఉందంటూ అధికారుల సమన్వయాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రోగ్రామ్‌ను దిగ్విజయం చేయడం కోసం అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేశారని కొనియాడారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి కృషిచేసిన జిల్లాకలెక్టర్, ఎస్పీకీలక పాత్ర పోషించారంటూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ విందు కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధక, వెలుగు, విద్యాశాఖలతో పాటు ఇతర కీలక శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ప్రతిభను, చూపిన చొరవను ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. విందు అనంతరం ప్రోగ్రామ్ నిర్వహణలో క్రియాశీలకంగా వ్యవహరించిన అధికారులందరినీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, కోళ్ల బాలాజీ అప్పల బాలాజీ రామ్ ప్రసాద్ దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇదే తరహా సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# శెట్టిపాలెం గ్రామంలో వరి విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి



**కొత్తవలస, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలంలో గని శెట్టిపాలెం గ్రామంలో వరి విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి నారు వేయడం జరుగుతుంది. తక్కువ సమయంలో నారు వేసిన వరి నారుకు ఎటువంటి తెగుళ్ల గాని సోకకుండా పకృతి వ్యవసాయ పద్ధతిలో బీజామృత్తితో విత్తన శుద్ధి చేసి వేయడం జరుగుతుంది. తక్కువ కాలంలో ఎదిగే వరి 1121, దేశవాలి మైసూర్ మల్లిక, కుజి పటాలియా, లాంటి రకమైన లాంటి విత్తనాలను వేసుకోవాలని రైతులకు చెప్పడం జరిగినది. ఇప్పుడున్న ఎల్ నినో పరిస్థితులను బట్టి దీర్ఘకాలిక రకాలను మాని తక్కువకాలంలో 100 నుంచి 120 రోజుల్లో పండే వరి పంటలను రైతులు వేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ పంటలను ఆరుతడి పంటలుగా గుర్తించి వేసుకోవాలని చెప్పడం జరిగినది. ప్రస్తుతం ఈ ఆరుతడి పంటలు వేసిన వరిలో అంతర పంటలుగా పెసర, కంది, బెండ, బొబ్బర, లాంటి పంటలను ప్రతి ఐదు అడుగులకు వేసుకోవాలని రైతులకు చెప్పడం జరిగినది .ఈ విధంగా వేసుకోవడం వలన వర్షాభావ పరిస్థితుల్లో వచ్చే పంటలను రైతులు గుర్తించి నాటుకోవాలని చెప్పడం జరిగినది. వర్షాలు ఎక్కువైతే వరి ఆదాయం ఇస్తుంది. వర్షాలు తక్కువ అయితే వరిలో అంతర పంటలుగా పప్పు ధాన్యాలను సాగు చేయాలని వాటి వలన ఆదాయం వస్తుందని కొత్తవలస మండల ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ గా కొరుపోలు సన్యాసమ్మ గారు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి దావాల లక్ష్మి విఓఏ దేవి మరియు రైతులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 10th మార్క్స్ మెమో.. దొరికినవారు సహకరించగలరని మనవి





**చెరుకుపల్లి, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామానికి చెందిన ఈమని ప్రృధ్వీరాజ్ (తండ్రి: లేట్ ఈమని సాంబశివరావు) అనే యువకుడికి చెందిన పదవ తరగతి (10th) ఒరిజినల్ మార్క్స్ మెమో పోయినది. బాపట్ల జిల్లా చెరుకుపల్లి జెడ్.పి పాఠశాలలో 2018-2019 విద్యార్హత సంవత్సరానికి సంబంధించిన ఈ సర్టిఫికెట్, గత నెల 29.07.2026న చెరుకుపల్లి జిరాక్స్ సెంటర్ నుండి స్కూటీపై ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో జారిపడిపోయింది. ఎవరికైనా ఈ సర్టిఫికెట్ లభించినట్లయితే లేదా దీనికి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే, దయచేసి సమీపంలోని పోలీసు స్టేషన్‌లో గానీ లేదా బాధితుడికి గానీ అందజేసి సహకరించగలరని మనవి.

# బాపట్లకు జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రికి ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, భారత్ ప్రతినిధి :** బాపట్ల పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ప్రమాణాలతో కూడిన ఉచిత, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మర్యాదపూర్వకంగా కలిశారు. బాపట్ల నూతన జిల్లాగా ఆవిర్భవించిన నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం (జీచీఎ), కేంద్రీయ విద్యాలయం (ఖఎ) లను సత్వరమే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఆయన వినతిపత్రం సమర్పించారు. వీటి ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణ, ప్రాథమిక ప్రక్రియలను త్వరలోనే పూర్తి చేస్తామని, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరగా... దీనిపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందిస్తూ, బాపట్ల జిల్లాలో నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అన్నవరం సత్యగిరిలో అక్రమ తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించిన పెద్దాపురం ఆర్డీఓ

**కాకినాడ బ్యూరో, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** పెద్దాపురం ఆర్డీఓ అన్నవరం సత్యగిరి దిగువ ప్రాంతంలో జరిగిన అక్రమ తవ్వకాల ప్రాంతాన్ని విశ్వహైందవ పరిషత్ నాయకులతో కలిసిప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలపై తప్పకుండా తగినచర్యలు తీసుకుంటామని, అలాగే అతి కొద్ది రోజుల్లో ఆ ప్రాంతమంతా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి సత్యగిరి సహజ సౌందర్యాన్ని పునరుద్ధరిస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పెద్దాపురం ఆర్డీఓ స్పందన ఎంతో సానుకూలంగా ఉందని, సత్య గిరి ప్రాంతాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని



ఇచ్చిన హామీ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సత్యగిరి పరిరక్షణకు సహకరిస్తూ సానుకూలంగా స్పందించిన పెద్దాపురం ఆర్డీఓ



విశ్వ హైందవ పరిషత్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు

**కాకినాడ బ్యూరో, 04 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** తెలుగు భాషాభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, 'దివిసీమ గాంధీ'గా మండలి వెంకట కృష్ణారావు ప్రజల మన్నన లందుకున్నారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు కాకినాడ జిల్లా పర్యటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఇతర అధికారులతో కలిసి మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ శాసనసభ నియోజక వర్గం నుంచి 1972లో ఏకగ్రీవంగా ఎన్నికై శాసనసభ్యుడిగా సేవలందించిన



మండలి వెంకట కృష్ణారావు,దివి సీమ ప్రాంతంలో నిరుపేదల కు బంజరు భూములను పంచే బృహత్తర కార్యక్రమానికి 1955 లో నే శ్రీకారం చుట్టారు. సుమారు 15వేల ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనదని కొనియాడారు. 1974లో విద్యా, సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి గా బాధ్యతలు చేపట్టిన ఆయన 1975లో హైదరాబాద్‌లో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలకు కార్య నిర్వా హక అధ్యక్షుడి గా వ్యవహరించి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం గా నిర్వహించారని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అలాగే అంతర్జాతీయ తెలుగు కేంద్రం ప్రథమ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారనన్నారు. ఇటు వంటి మహనీయుని ఆశయాలను,విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ, జిల్లా పర్యటకశాఖ అధికారి లక్ష్మణరావు, జెడ్పీ ఏవో ఎం. బుజ్జిబాబు ఇతర పర్యటనశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ - జోధ్‌పూర్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఏర్పాటు చేయండి

## కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి

**కాకినాడ బ్యూరో, 04 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** కాకినాడ జిల్లా ప్రజల చిరకాల కోరికను నెరవేర్చే దిశగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కీలకచర్యలు చేపట్టారు. ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ కృషితో ఇటీవల కేంద్ర రైల్వే శాఖ కాకినాడ నుండి పలు ముఖ్య నగరాలకు కొత్త రైళ్లు ఏర్పాటు చేయడంతో పాటు అనేక ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లు గా మార్చింది, తాజాగా జిల్లా కేంద్రం కాకినాడ టౌన్ నుండి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వరకు కొత్త వారాంత ఎక్స్‌ప్రెస్ రైలును ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు విజ్ఞప్తి చేశారు, ఈ మేరకు ఆయన మంగళవారం కేంద్రమంత్రికి లేఖ రాశారు. జిల్లా ప్రజల డిమాండ్ మేరకు ఇప్పటికే ప్రవేశపెట్టిన కాకినాడ టౌన్--హిసార్ వారాంత ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల ఉత్తర భారత దేశం



తో రైల్వే అనుసంధానం మెరుగుపడిందని, ఇందుకు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రస్తుతం నడుస్తున్న ఒక్క వారాంత రైలు పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతోందన్నారు. ప్రస్తుతం హిసార్ ఎక్స్‌ప్రెస్ ప్రధానంగా జైపూర్ మార్గంలోప్రయాణిస్తోందని, జోధ్‌పూర్,జైసల్మేర్, బార్మేర్, పాలి, జాలోర్, భగత్ కి కోఠి వంటి పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు నేరుగా అనుసంధానం లేదని తెలిపారు. దీంతో ప్రయాణికులు జోధపూర్ కు చేరుకోవాలంటే జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి జంక్షన్లలో రైళ్లు మార్చుకోవాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ఖర్చు, అసౌకర్యం పెరుగుతున్నాయని వివరించారు. జోధ్‌పూర్ ఉత్తర--పశ్చిమ భారతదేశంలోని ప్రధాన రైల్వే జంక్షన్ కావడంతో అక్కడికి నేరుగా రైలు ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు సులభమైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత రైలు ద్వారా కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదించాలని కేంద్ర రైల్వే మంత్రిని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

# దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్టరావు జయంతి వేడుకలు

**కాకినాడ బ్యూరో, 04 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం నందు దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన పోలీసు అధికారులు తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు, అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ 1926 ఆగస్టు 4వ తేదీన కృష్ణా జిల్లా కైకలూరులో జన్మించిన మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రిగా ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు



పొందారన్నారు. 1975లో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత వారిదన్నారు. దివిసీమ ఉప్పెన సంభవించిన సమయంలో బాధితులను ఆదుకోవడంలో ముందుండి సేవలందించిన ఆయన వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా దివిసీమ గాంధీ అనే బిరుదును పొందారన్నారు. తెలుగు భాషాభివృద్ధి, తెలుగు సంస్కృతి పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి భావితరాలకు ఆదర్శప్రాయమని అడిషనల్ ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, ఏ ఆర్ డిఎస్పీ వి జి శ్రీహరి రావు, డి టి ఆర్ బి ఇన్స్పెక్టర్ బి రాజశేఖర్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ డి దుర్గా శేఖర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం నరసింహ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం వి వి సత్యనారాయణ మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం కాకినాడ జిల్లా చైర్మన్‌గా బొంతు శ్రీనివాసరావు



**కాకినాడ బ్యూరో, 04 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం కాకినాడజిల్లా కమిటీ చైర్మన్‌గా బొంతు శ్రీనివాసరావును రాష్ట్రఅధ్యక్షుడు ఆస్కర్‌రావు అధికారికంగా నియమితులు అయ్యారు. కాకినాడ జిల్లా ప్రజాఆరోగ్య వైద్య అధికారిని కె.అనిత ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగులందరినీ ఐక్యంగా ఉంచి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమంకోసం సంఘం తరఫునపని చేస్తానని అన్నారు. నియామకాన్ని పురస్కరించు కుని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి చెందిన హెల్త్ సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు బొంతు శ్రీనివాసరావును ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. కిషోర్, రామారెడ్డి, పతాంజలి, పి. వెంకటేశ్వరరావు, పి. సురేష్, నక్క ఆదిలక్ష్మి, జి.రమణమ్మ పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి





## మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్

**చెరుకుపల్లి, 04 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు అవగాహనతో మెలిగి, పెసర, మినుము వంటి ప్రత్యామ్నాయ పప్పుధాన్యాల సాగును చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ సూచించారు. మంగళవారం ఆళ్లవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జలాశయాల్లో నీటి నిల్వలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన పంటల వివరాలను రైతులకు స్పష్టంగా వివరించారు. అలాగే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలపై రైతులు పూర్తి అవగాహన పెంచుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి డి. శివరామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.డి. రామకృష్ణ, టి. అఖిల, రాహేల్ రావులతో పాటు పలువురు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిస్తే బీమా లేదు : సుప్రీంకోర్టు

**న్యూ ఢిల్లీ, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** ప్రమాదం జరిగినప్పుడు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే, బీమా సంస్థ నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గడువు ముగిసిన లైసెన్స్‌తో వాహనం నడిపి ప్రమాదం జరిగితే, ఆర్థిక భారం పూర్తిగా డ్రైవర్ లేదా యజమానిపైనే పడుతుంది. 2009 నాటి కేసులో లైసెన్స్ గడువు ముగిసినందున పంజాబ్-హర్యానా హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియను సులభతరం చేయాలని, దరఖాస్తులు, పరీక్షలను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని ప్రభుత్వాలకు సూచించింది.




# అమరావతి ఛాంపియన్షిప్ పోటీలలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ



**మైలవరం, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** మైలవరం నియోజకవర్గంలో BRCE కాలేజి నందు జూలై 28, 2026 న నిర్వహించిన అమరావతి చాంపియన్షిప్, అథ్లెటిక్స్ పోటీలలో ఇబ్రహీంపట్నం సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. విద్యార్థులు అండర్-17 రితే, హైజంప్, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, షాట్ పుట్ విభాగాల్లో అద్భుత ప్రదర్శన - కనబరిచి, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. అండర్-17 బాలికల షాటపుట్ పోటిలో ఎన్. సిరి వెన్నెల ప్రథమ స్థానం, కె. లక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. అండర్-17బాలుర జావెలిన్ త్రోలో ఎన్. ప్రేమ్ కుమార్ ద్వితీయ స్థానం సాధించగా, అండర్-17 బాలికల జావెలిన్ త్రోలో బి. నిర్మల తేజ ప్రథమ స్థానం దక్కించుకున్నారు. అండర్-17 బాలుర హైజంప్ లో ఓ. కుసుమ మనోహర్ ప్రథమ స్థానం, బాలికల హైజంప్ కె లక్ష్మి ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయు (హెచ్ఎం) Sr. జయప్రద మరియు వి. కుమార్. శారీరక విద్యా ఉపాధ్యాయులు (పే ఈటె) అభినందించి, వారి ప్రతిభను కొనియాడారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటిల్లోకూడా ఇదే స్ఫూర్తితో రాణించి మరం మరిన్ని, విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


# సీనియర్ జర్నలిస్ట్ బడుగు భరత్ కు చెరుకుపల్లి మండలం మీడియా సోదరులు నివాళి



**చెరుకుపల్లి, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** సీనియర్ జర్నలిస్ట్ బడుగు భరత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల చెరుకుపల్లి మండల పత్రిక, మీడియా సోదరులు మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. మీడియా రంగంలో భరత్ ఎంతోకాలంగా పనిచేశారని, ఆయన ఆదర్శాలు తోటి విలేకరులకు ఆదర్శమని పలువురు వ్యక్తం చేశారు.

# అపార్టుమెంట్ లో పేలిన ఎ.సి


## స్వల్ప ఆస్థి నష్టం.. తప్పిన పెను ప్రమాదం



**ఇబ్రహీంపట్నం, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నంలోని పాతగేటు సమీపంలో బ్రిలియంట్స్ కాన్వెంట్ రోడ్డులో ఉన్న శ్రీనిధి హైట్స్ అనే ఓ అపార్ట్మెంట్లో నాలుగో అంతస్తులోని ఓ గదిలో ఉన్న ఏసీ పేలడంతో అపార్ట్మెంట్ వద్ద భారీగా పొగలు అలుముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన అపార్ట్మెంట్ వాసులు అపార్ట్మెంట్ కి విద్యుత్ నిలిపివేసి అందులో నివసిస్తున్న వారిని సురక్షితంగా బయటికి తరలించారు అనంతరం డాక్టర్ ఎంటిటిపిఎస్ లోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో డాక్టర్ ఎన్టీటీపీఎస్ కు చెందిన అగ్నిమాపక వాహనం శ్రీనిధి హైట్స్ వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు అయితే ఘటన వివరాలు తెలియాల్సి ఉంది జరిగిన ఘటనలో ఎవరికి ఎటువంటి హాని జరగలేదని తెలిపారు.

# స్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి

## డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రాధాకృష్ణమూర్తి



**చెరుకుపల్లి, 04 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి :** గ్రామస్తులకు స్మశాన వాటికను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ మొఖమాటం రాధాకృష్ణమూర్తి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం, మట్టి తోలకం పనులను క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. గత 30 ఏళ్లుగా నిలిచిపోయిన ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చొరవతో తిరిగి ప్రారంభించడం పట్ల స్థానిక గ్రామస్తులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

6

# తమిళనాట రాజకీయ రచ్చ

## త్రిషపై పరోక్ష విమర్శలు

### ఉదయనిధి అరెస్ట్..కోర్టు ఆదేశాలతో విడుదల

**చెన్నై:** తమిళనాడులో సీఎం విజయ్, సినీ నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు విడుదల చేశారు. పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను సెంగిపట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు గంటన్నరపాటు విచారించిన అనంతరం విడుదల చేశారు. కావేరి జలాల అంశంపై జరిగిన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవిగా విమర్శలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఆయనను చెన్నైలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను సవాల్ చేస్తూ డీఎంకే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం ఉదయనిధిని విడుదల చేయాలని, తదుపరి విచారణ వరకు బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. కావేరీ జలాల అంశం ప్రస్తుతం తమిళనాడులో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో తంజావూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో నటి త్రిషను ఉద్దేశించి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఉదయనిధిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావేరీ నదీ జలాల అంశంపై సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనలో ఉదయనిధి మాట్లాడుతూ.. విజయ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డెల్టా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆయన ప్రసంగిస్తోన్న సమయంలో పలువురు కార్యకర్తలు త్రిష, త్రిష అంటూ నినాదాలు చేశారు. ఆ నినాదాల మధ్యనే తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉదయనిధి పరోక్షంగా నటి ప్రస్తావన తెచ్చారు. ఆమె గురించి ద్వంద్వార్థం ధ్వనించేలా అనుచితంగా మాట్లాడారు. అయితే తాను చెప్పింది కావేరీ గురించేనని ఆయన వివరణ ఇచ్చారు. దీంతో ఉదయనిధి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'ఇవి అసహ్యామైన వ్యాఖ్యలు. ఎవరిపైనా ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదు. డీఎంకే దిగజారుతున్న రాజకీయ ప్రమాణాలకు ఈ మాటలు నిదర్శనం' అని టీవీకే నేతలు మండిపడ్డారు. భాజపా నేతలు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించారు. ఇది సిగ్గుచేటు ప్రవర్తన అని తప్పుపట్టారు. ఉదయనిధి తీరుపై టీవీకే పార్టీ.. జాతీయ మహిళా కమిషన్‌ను ఫిర్యాదు చేసింది. ఆయన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకొని, చర్యలు చేపట్టాలని కోరింది. అలాగే ఉదయనిధి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.



## సీఎం విజయ్ ఓ అసమర్థ నాయకుడు

### కావేరీ జలాలపై దృష్టి మరల్చేందుకే ఉదయనిధి అరెస్ట్

### ఎక్స్ వేదికగా మండిపడ్డ మాజీ సీఎం స్టాలిన్

**చెన్నై:** నటి త్రిషను ఉద్దేశిస్తూ డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపాయి. ఇందుకు సంబంధించిన కేసులో ఆయన అరెస్టయి.. బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాలపై ఉదయనిధి తండ్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందిస్తూ.. సీఎం విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అహంకారం వినాశనానికి దారితీస్తుందని, అది నిరంతరం కొనసాగితే.. మరింత వేగంగా పతనమవుతారని దుయ్యబట్టారు. విజయ్.. ఓ అసమర్థ నాయకుడని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం తన ఎక్స్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'కావేరీ నదీ జలాలు, మేకెదాటు ప్రాజెక్ట్ వ్యవహారంలో తమిళనాడు హక్కులను అణచివేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. దాన్ని ఖండించేందుకు తంజావూరులో డీఎంకే ఆందోళన కార్యక్రమం చేపట్టింది. అందులో ఉదయనిధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ విమర్శలకు బదులుచెప్పే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని లేదు. అందుకే వాటిపై దృష్టి మరల్చేందుకు ఉదయనిధిని అరెస్ట్ చేసింది. మన సీఎం విజయ్ కావేరీ నీటిని తీసుకురాలేరు. ఆయనో డమ్మీ సీఎం. ఇక, ఆయన మంత్రులు ఒక సినిమా (జననాయగన్‌ను ఉద్దేశిస్తూ)ను పట్టుకుని వేలాడుతున్నారు. రాష్ట్రంలో ఓ జోకర్ క్యాబినెట్ అధికారంలో ఉందని స్టాలిన్ విమర్శించారు. శాసనసభలో ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న ఉదయనిధి పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరించారు. ఇంటికొచ్చి అరెస్టు చేసి.. తంజావూరుకు తీసుకెళ్లారు. కోర్టు విచారణ సందర్భంగా ఉదయనిధిని కస్టడీలోకి తీసుకొనే ఉద్దేశం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. మరి అలాంటప్పుడు ఆయనను తంజావూరుకు ఎందుకు తరలించారు? ఎందుకు అన్ని కేసులు పెట్టారు. కోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టని మాజీ సీఎం ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. తనను విమర్శిస్తున్న వారందరినీ విజయ్ అరెస్టు చేయిస్తున్నారని స్టాలిన్ దుయ్యబట్టారు. చెన్నైలోని మెరీనా బీచ్ వద్దకు ఆందోళనకారులను రానివ్వడం లేదని, నీట్ వ్యతిరేక ర్యాలీని కూడా అనుమతించట్లేదని ఆరోపించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముందు ఉదయనిధి అరెస్టు కుట్రపూరిత చర్యేనని స్టాలిన్ మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలకు తమ నేతను దూరంగా ఉంచాలనే ఉద్దేశంతోనే ఉదయనిధిపై తప్పుడు కేసులు పెట్టించారని విమర్శించారు. తన కుమారుడు ఎవరిపైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయలేదని, ఒకవేళ అలా చేసినట్లు నిరూపిస్తే తక్షణమే క్షమాపణలు చెబుతాడని స్టాలిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సీఎం విజయ్ ఇకనైనా రీల్స్ క్రియేట్ చేయడం మాని.. తన బాధ్యతలను గుర్తించి దానికి అనుగుణంగా వ్యవహరించాలన్నారు.

# ఈ-20 పెట్రోల్ వినియోగంపై ముందుకే

### రాజ్యసభలో కేంద్ర మంత్రి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ :** దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే ఇ20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇ20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, దీని వల్ల చేకూరే ప్రయోజనాలను కేంద్రం సమగ్రంగా వివరించింది. దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్ వినియోగాన్ని దశలవారీగా వేగవంతం చేస్తున్నామని,

ఈ పాలసీ ద్వారా ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉ న్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం దీని ప్రధాన లక్ష్యమని చెప్పింది. చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు అదనపు మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా రైతులకు మెరుగైన మద్దతు ధర, అదనపు ఆదాయం అందుతుందని వెల్లడించింది. ఇంధనంలో ఇథనాల్ కలపడం వల్ల కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గి, పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొంది.




# ట్రంప్ ఒత్తిడికి లొంగిన మోడీ

### ఈ-20పై సరైన నిర్ణయాలు తీసుకోండి
### ప్రజలకు రెండు ఆప్షన్లను ఇవ్వాలి
### తమకు నచ్చిన పెట్రోలు అనుమతినివ్వాలి
### ప్రధాని నివాసం ముట్టడికి ఆప్ ప్రయత్నం
### నివాసం వద్దే అడ్డుకున్న పోలీసులు
### పలువురు నేతల అరెస్టు, దిగ్బంధం
### తక్కువ ధరకే విక్రయించాలని డిమాండ్

**న్యూఢిల్లీ :** ఈ 20 పెట్రోల్కు వ్యతిరేకంగా ఆప్ పోరుబాట సాగిస్తోంది. కేంద్రం తీరుపై స్వరం పెంచుతోంది. ప్రధాని మోదీ విధానాలపై నిరసనను తెలుపుతోంది. మంగళవారం ప్రధాని నివాసం వైపు పాదయా త్రగా వెళ్తున్న ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా, ఆ పార్టీ ముఖ్య నేతలను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. తన నివాసం దాటి ముందుకు వెళ్లడానికి అనుమతించమని స్పష్టం చేశారు. కేజీవాల్, మనీశ్ సిసోడియా, ఆప్ మహిళా నేత జాస్మిన్ షా సహా ఆ పార్టీ కార్యకర్తలు ఫిరోజ్ రోడ్డుపై నిరసనకు దిగారు. ఇథనాల్ కలిసిన పెట్రోల్ వల్ల వాహన యజమా నులపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆప్ ఆరోపిస్తోంది. ఈ20 పెట్రోల్ను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు నుంచి వినతి పత్రాలను సేకరించింది. ఇలా సేకరించిన 2.30 లక్షలకు పైచిలుకు వినతి ప త్రాలను సమర్పించేందుకు కేజీవాల్ మంగళ వారం ప్రధాని నివాసానికి బయలుదేరారు. ఆయనతో పాటు మరో 100 మంది పార్టీ కార్యకర్తలు ఉన్నారు. అంతకు ముందు ఆయన ర్యాలీలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇథనాల్ కలిపి న పెట్రోల్ పై వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, దీనిపై చర్చించడానికి అపాయింట్మెంట్ ఇవ్వాలని అరవింద్



కేజ్రీవాల్ ఇంతకు ముందు ప్రధాని మోదీకి లేఖ రాశారు. స్వచ్ఛమైన పెట్రోల్, ఈ20 పెట్రోల్ అనే రెండు ఆప్షన్లలో, తమకు నచ్చినదానిని ఎంచుకునే అవకాశం వినియోగదారులకు ఇవ్వాలని డిమాండి చేశారు. ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం తన విధానాన్నే కొనసాగిస్తోందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిన మోదీ ప్రభుత్వం ఇథనాల్ కలిపిన పెట్రోలను ప్రోత్సహిస్తోందని కేజీవాల్ ఆరోపించారు. వాహన యజమానుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఈ20 పెట్రోలు ఎందుకు బలవంతంగా అమలు చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పెట్రోల్ లేదా ఈ20 పె ట్రోల్లలో ఏదో ఒకటి ఎంచుకునే అవకాశం ఉండాలని మాత్రమే మేము కోరుకుంటున్నాం. ఒక వేళ ఈ20 పెట్రోలినే ప్రోత్సహిస్తున్నట్లయితే, దానిని తక్కువ ధరకే విక్రయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

### కేజ్రీవాల్ కు కమలం కౌంటర్

కెజ్రవాలపై బీజేపీ విమర్శలను మొదలు పెట్టింది. ఈ20 పె ట్రోల్పై కేజ్రీవాల్ చేస్తున్న వాటిపై బీజేపీ ఎదురుదాడికిదిగింది. ఆయన రైతుల ప్రయోజనాలను వ్యతిరేకిస్తున్నారని, తన విఫల రాజకీయాలను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్ని స్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, కేజ్రీవాల్ నిరసన అసంబద్ధమైనది, అర్థరహితమైనది, రాజకీయ ప్రేరేపితమైనది అని విమర్శించారు. ఇథనా ల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని చాలా పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. దీనిపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని చెప్పారు. కేజీవాల్ చేస్తుంది రైతులకు వ్యతిరేకం. కేజ్రీవాల్ జీ, మీరు రైతులకు ఆదాయం రాకుండా ప్రయత్నిస్తున్నారు. మొక్కజొన్న, చెరకు, ఇతర వ్యవసాయ పంటల నుంచి ఇథనాల్ ఉత్పత్తి అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో దశాబ్దాలుగా ఇథనాల్ను ఉ పయోగిస్తున్నారు. భారతదేశంలో కూడా దీని వినియోగాన్ని సరైన పద్ధతిలో అమలు చేశారు. కానీ కేజ్రీవాల్ అనవసర వివాదాన్ని అనుకుంటున్నారు. సృష్టించాలని ఎలాగైనా సరే రాజకీయాలు చేయాలనేది ఆయన ఉద్దేశం. దేశం, వాహనాలు, ప్రజల సమస్యల పట్ల ఆయనకు ఎలాంటి శ్రద్ధ లేదు. కేవలం తన విఫలమైన రాజకీయాలను పునరుద్ధరించుకోవడానికే ఆయన ప్రయత్నిస్తున్నారు. ఆయన వాదనలకు ఎలాంటి ప్రాతిపదిక లేదు అని తరుణ్ చుగ్ అన్నారు. మరోవైపు ఇథనాల్ కలిపిన పెట్రోలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీకి చెందిన ట్రాన్స్ పోర్టు సంఘాలు మంగళవారం రాజ్ ఘాట్ వద్ద నిరసన చేపట్టాయి. అంతకుముందు ట్యాక్సీ, టూరిస్టు ట్రాన్స్ పోర్టు అండ్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్, ఇతరులు పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతూ పాదయాత్ర చేయాలని పిలుపునిచ్చాయి. కానీ పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో రాజ్ ఘాట్కు వెళ్లి మహాత్మా గాంధీకి తమ వినతులు సమర్పించాలని నిర్ణయించుకున్నాయి. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ తగ్గడం, ఇంజిన్ అరిగిపోయే ప్రమాదాలు ఉన్నాయనే వాదనలు ఉ ండటంతో అనుమానాలు నెలకొన్నాయి.

# మరో బాదుడుకు ట్రంప్ సిద్ధం

### హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు

**వాషింగ్టన్ :** వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది. కాబట్టి ఈ ఫీజు కూడా అమల్లోకి వస్తే భారతీయులపై మరింత భారం పెరిగే అవకాశం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం

### ఇరాన్‌కు మరోమారు ట్రంప్ అల్టిమేటం

### ఇరాన్‌ను లొంగదీసుకునే ప్రత్యామ్నాయాలపై గురి

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాథేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం. హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది. కానీ, హోర్ముజ్ జలసంధి ఇప్పటికే అమెరికా నియంత్రణలో ఉంది. హోర్ముజ్ 'ది యునైటెడ్ స్టేట్స్ వాల్ ఆఫ్ స్టీల్' కంట్రోల్‌లో ఉంది. జలసంధిలో ప్రయాణం పూర్తిగా అమెరికా ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉ ండదు' అని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా పెట్టిన షరతులను ఇరాన్ అంగీకరించట్లేదు. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడులకంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే


లేదన్నారు. మరోవైపు మంగళవారం తెల్లవారుజామున కువైట్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఐఆర్‌జీసీ డ్రోన్ దాడులు చేపట్టింది.

## ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

### న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు


**వాషింగ్టన్:** సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమోక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది. ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు

# టీమిండియాలో కలకలం



## కోచ్ గౌతం గంభీర్‌పై సీనియర్ల ఫిర్యాదు?

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలిపై జట్టులోని కొందరు సీనియర్ ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రాహుల్ ద్రవిడ్ తర్వాత కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గంభీర్ పద్ధతులపై తమకున్న అభ్యంతరాలను కొందరు సీనియర్లు... మాజీ క్రికెటర్లతో పాటు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లోని సభ్యులకు అనధికారికంగా తెలియజేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో గంభీర్‌పై ఒత్తిడి పెరుగుతోంది. జట్టు ఓటమికి గంభీర్ బాధ్యత స్వీకరించడానికి ఇష్టపడటం లేదని, ఓటమి భారాన్ని ఆటగాళ్లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లేదా సహాయక సిబ్బందిపై నెట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఓ నివేదిక పేర్కొంది. ఓటమికి కారణం యాజమాన్య నిర్ణయాలు కాదన్నట్లుగా అతను వ్యవహరిస్తున్నాడని, ఈ భావనే ఆటగాళ్లలో అసంతృప్తికి కారణమవుతోందని తెలుస్తోంది. ఈ వ్యవహారం డ్రెస్సింగ్ రూమ్‌లోనూ చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. ఈ పరిణామాలపై బోర్డు అధికారులు కూడా ఆందోళన చెందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ అనధికారిక ఫిర్యాదులు, ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు స్పష్టమవుతోంది. జట్టులో ఇప్పటికీ అతడే కీలక అధికారిగా, సర్వాధికారాలు కలిగిన వ్యక్తిగా కొనసాగుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలలో వైట్-బాల్ సిరీస్‌లలో ఓటములు, స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టుల్లో వైట్‌వాష్, దక్షిణాఫ్రికాతో సిరీస్ ఓటమి వంటి ఫలితాల నేపథ్యంలో గంభీర్ కోచింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా శ్రీలంకతో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ గంభీర్, అతని కోచింగ్ బృందానికి అత్యంత కీలకంగా మారింది. పలువురు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా ఈ సిరీస్‌కు అందుబాటులో లేకపోవడం వారికి అదనపు సవాల్‌గా మారింది. ప్రస్తుతానికి ఈ చర్చలన్నీ అనధికారిక స్థాయిలోనే ఉన్నాయని, గంభీర్‌కు బోర్డు మద్దతు కొనసాగుతుందని స్పష్టమవుతోంది.




## టీమిండియాలో షమీకి దారులు మూసుకున్నట్టేనా?..

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తరచూ గాయాల బారిన పడటం జట్టు యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడినప్పటికీ, శ్రీలంకతో జరగబోయే టెస్ట్ సిరీస్‌కు బుమ్రా మరోసారి గాయంతో దూరమయ్యాడు. అతని స్థానంలో జమ్మూ కశ్మీర్ యువ పేసర్ ఆకిబ్ నబీకి బీసీసీఐ అవకాశం కల్పించింది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన నబీకి చోటు దక్కడంపై హర్షం వ్యక్తమవుతున్నప్పటికీ, ఈ నిర్ణయం సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కెరీర్‌పై తీవ్రమైన ప్రశ్నలను రేకెత్తిస్తోంది. గత కొంతకాలంగా షమీ టీమిండియాకు దూరంగా ఉంటున్నాడు. అతను 2023 నుంచి టెస్టులకు, గత ఏడాది నుంచి వన్డేలకు, 2025 నుంచి టీ20లకు ఎంపిక కాలేదు. తొలుత ఫిట్‌నెస్ సమస్యలతో పక్కనపెట్టినా, గత ఏడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ జాతీయ జట్టులోకి అతనికి పిలుపు అందడం లేదు. షమీ పునరాగమనంపై బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌ను ప్రశ్నించగా, టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన ఫిట్‌నెస్ అతనికి లేదని స్పష్టం చేశాడు. అయితే, వాస్తవ గణాంకాలు మరోలా ఉన్నాయి. షమీ తన చివరి ఏడు రంజీ ట్రోఫీ మ్యాచ్‌లలో ఏకంగా 1383 బంతులు వేసి, 16.72 సగటుతో 37 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన, కెరీర్ బెస్ట్ గణాంకాలు (8/90) కూడా ఉన్నాయి. ఇంత శ్రమించినా ఫిట్‌నెస్ లేదనడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు శ్రీలంకతో సిరీస్‌కు ఎంపికైన ఆకిబ్ నబీ రంజీ సీజన్‌లో అద్భుతంగా రాణించాడు. కేవలం 12.56 సగటుతో 60 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అతని ప్రదర్శనకు గుర్తింపు లభించింది. ఈ ఎంపికతో అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ షమీకి, ఇతర సీనియర్ ఆటగాళ్లకు ఒక స్పష్టమైన సందేశం పంపినట్లు కనిపిస్తోంది. కేవలం దేశవాళీలో రాణిస్తే సరిపోదు, జాతీయ జట్టులో చోటు కోసం పోటీ పడుతున్న యువ ఆటగాళ్ల కంటే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, పూర్తి ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సిందే. ఇకపై యువ ఆటగాళ్లు కేవలం జట్టును నింపడానికి కాకుండా, వారి ప్రదర్శన ఆధారంగా నేరుగా తుది జట్టులో స్థానం కోసం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో షమీ తిరిగి జట్టులోకి రావడం మరింత కష్టతరం కానుంది.

# 2011 ఫైనల్ సిక్స్

**ధోనీ గురించి ఆసక్తికర విషయాలు చెప్పిన శ్రీలంక మాజీ పేసర్**



భారత క్రికెట్ చరిత్రలో 2011 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఒక మరపురాని ఘట్టం. ఆ మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ కొట్టిన విన్నింగ్ సిక్స్‌ను అభిమానులు ఎప్పటికీ మరిచిపోలేరు. ఆ బంతిని సంధించిన శ్రీలంక మాజీ ఫాస్ట్ బౌలర్ నువాన్ కులశేఖర, తాజాగా ఆ ఫైనల్ మ్యాచ్‌తో పాటు ధోనీ వ్యక్తిత్వం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రపంచకప్ తర్వాత ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టుకు ధోనీతో కలిసి ఆడినప్పటికీ, ఆ సిక్స్ గురించి ధోనీ తనతో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదని కులశేఖర వెల్లడించాడు. "ప్రపంచకప్ ముగిసిన వెంటనే నేను చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాను. కానీ, ధోనీ ఎప్పుడూ ఆ ఫైనల్ గురించి మాట్లాడలేదు. దీన్నిబట్టే అతను ఎలాంటి వ్యక్తి అనేది అర్థం చేసుకోవచ్చు. ధోనీ చాలా ప్రశాంతంగా ఉంటాడు. గతాన్ని పట్టించుకోకుండా ఎప్పుడూ వర్తమానంపైనే దృష్టి పెడతాడు. రాబోయే మ్యాచ్ గెలవడంపైనే అతని ఏకాగ్రత ఉంటుంది. అతనిలో నాకు బాగా నచ్చిన లక్షణం ఇదే" అని కులశేఖర ప్రశంసించాడు. ఆ సిక్స్ గురించి కులశేఖర మాట్లాడుతూ.. "క్రికెట్‌లో పవర్‌ప్లే, డెత్ ఓవర్లలో ఏ బౌలర్‌కైనా ఇలాంటివి జరగవచ్చు. ధోనీని ఔట్ చేయడానికి నేను నా వంతు ప్రయత్నం చేశాను. కానీ, అతను సిక్స్ కొట్టాడు. అయితే, 2014 టీ20 ప్రపంచకప్‌ను మేం ఇదే తరహాలో గెలుచుకోవడం ఒక సానుకూల జ్ఞాపకం. ఈ అందమైన ఆట ఇలాగే ఉంటుంది" అని వ్యాఖ్యానించాడు. అదే సమయంలో, ఆ ఫైనల్‌లో కీలక సమయంలో గౌతమ్ గంభీర్ క్యాచ్ జారవిడవడంపై అతడు విచారం వ్యక్తం చేశాడు. గంభీర్ 30 పరుగుల వద్ద ఉన్నప్పుడు కులశేఖర ఇచ్చిన క్యాచ్‌ను వదిలేశాడు. ఆ తర్వాత గంభీర్ 97 పరుగులు చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. "ఒక దశలో మేం గెలుస్తామని నమ్మకంతో ఉన్నాం. కానీ, గంభీర్ ముఖ్యమైన క్యాచ్‌ను నేను వదిలేశాను. దానిపై ఇప్పటికీ పశ్చాత్తాపం ఉంది. అయితే, పెద్ద మ్యాచ్‌లలో ఇలాంటివి జరుగుతుంటాయి. ఆ ఫైనల్‌లో మంచు ప్రభావం కూడా మా ఓటమిలో కీలక పాత్ర పోషించిందని నేను నమ్ముతున్నాను" అని కులశేఖర తెలిపాడు.

# బూతులు మాట్లాడటం 'కూల్' కాదు

**ఒలింపిక్ విజేత మను బాకర్**



యువతలో అనుచిత పదజాల వాడకం సాధారణమైపోవడంపై భారత ఒలింపిక్ షూటింగ్ మెడలిస్ట్ మను బాకర్ ఆందోళన వ్యక్తం చేసింది. "బూతులు మాట్లాడటం కూల్ కాదు" అని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ మాటలను జాగ్రత్తగా ఎంచుకోవాలని సూచించింది. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా కొందరు అనుచిత నినాదాలు చేసిన నేపథ్యంలో ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ విషయంపై మను బాకర్ ఆదివారం 'ఎక్స్' వేదికగా స్పందించింది. "మనం మాట్లాడే భాషే మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. మన మాటలే కాలక్రమేణా మన నడవడికగా మారతాయి. అందుకే మాటలను జాగ్రత్తగా ఎంచుకోవాలి. బూతులు మాట్లాడటం ఆత్మవిశ్వాసం కాదు, ఆధునికత అంతకన్నా కాదు" అని పేర్కొంది. కష్టపడి పనిచేయడం, దయతో ఉండటం, ఇతరులను, మనల్ని మనం గౌరవించుకోవడం, నిజాయతీగా విజయం సాధించడం, తల్లిదండ్రులు, దేశం గర్వపడేలా చేయడమే అసలైన 'కూల్' అని ఆమె వివరించింది. గత కొన్నేళ్లుగా యువతలో బూతు భాష వాడకం సాధారణమైపోయిందని, చాలా మంది దాన్ని 'కూల్'గా భావిస్తున్నారని, అందుకే తాను స్పందించాల్సి వచ్చిందని మను బాకర్ స్పష్టం చేసింది. ఈ నిరసనల అనంతరం ప్రధాని మోదీ సైతం స్పందించి, తనను దూషించిన విద్యార్థులను క్షమిస్తున్నానని, సమాజం వారికి మార్గనిర్దేశం చేయాలని కోరిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్, నిరసన ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించినా, ప్రధానిని దూషించడం తనను బాధించిందని అన్నారు. "ప్రజాస్వామ్యం మనకు అసమ్మతి తెలిపే హక్కు ఇస్తుంది కానీ, అగౌరవపరిచే హక్కును కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. మరో నటుడు అశుతోష్ రాణా కూడా బాధ్యతాయుతమైన సంభాషణ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "సింహాలు గర్జిస్తాయి, కుక్కలు మొరుగుతాయి. వాటి శబ్దాన్ని బట్టే వాటిని గుర్తిస్తారు. మన మాటలే మనకు గౌరవాన్ని లేదా అవమానాన్ని తెచ్చిపెడతాయి" అని అన్నారు. నిరసనకారులను "గట్టర్ జనరేషన్" అని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు.



## అర్ష్‌దీప్‌కు చోటు..

**అభిషేక్ శర్మకు నిరాశ.. దులీప్ ట్రోఫీ నార్త్ జోన్ టీమ్ ఇదే**

దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీ-2026 కోసం నార్త్ జోన్ తమ జట్టును ప్రకటించింది. ఆగస్టు 23 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో జట్టు సారథ్య బాధ్యతలను జమ్మూ కశ్మీర్‌కు చెందిన 24 ఏళ్ల వికెట్ కీపర్-బ్యాటర్ కన్హయ్య వాధ్వాన్ చేపట్టనుండగా, ఢిల్లీ ఆటగాడు ఆయుష్ బదోని వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ జట్టులో టీమిండియా పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కంబోజ్‌లకు చోటు కల్పించారు. ఇటీవల రంజీ ట్రోఫీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జమ్మూ కశ్మీర్ జట్టు నుంచి కమ్రాన్ ఇక్బాల్, అబ్దుల్ సమద్, అబిద్ ముస్తాక్, సునీల్ కుమార్, యుధ్వీర్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లను సెలక్టర్లు ఎంపిక చేశారు. దేశవాళీ క్రికెట్‌లో వారు కనబరిచిన ప్రదర్శనకు దక్కిన గుర్తింపుగా దీనిని పేర్కొనవచ్చు. అయితే, పంజాబ్‌కు చెందిన స్టార్ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్‌లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. మరోవైపు, టీమిండియా శ్రీలంక పర్యటన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, ఆకిబ్ నబీలు అందుబాటులో లేరని సెలక్షన్ కమిటీ స్పష్టం చేసింది. సీనియర్ ఆటగాడు పరాస్ డోగ్రా (41) పేరును కూడా సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన కన్హయ్య వాధ్వాన్ తన ఫస్ట్-క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 16 మ్యాచ్‌లు ఆడి 883 పరుగులు చేశాడు. అతను 2018-19 సీజన్‌లో కేవలం 17 ఏళ్ల వయసులోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడం గమనార్హం.

# నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు?


యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న సందేశాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తమిళ నటుడు ధృవ్ విక్రమ్‌తో ప్రేమాయణం ముగిసిందని, ఆ బ్రేకప్ బాధలోనే ఆవేదనతో కూడిన పోస్టులు పెడుతోందంటూ నెట్టింట పుకార్లు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన అనుపమ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. "నా అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఏం పోస్ట్ చేయాలనేది పూర్తిగా నా వ్యక్తిగత హక్కు, నా సొంత నిర్ణయం. నా బాధను ఇతరుల ముందు ప్రదర్శించి సానుభూతి పొందాల్సిన అవసరం నాకు లేదు. ఒక సాధారణ మహిళగా జీవితంలో ఎదుర్కొనే మార్పుల గురించే నేను మాట్లాడాను. ఆ మార్పులను సమాజంతో ధైర్యంగా పంచుకోవడం నాకు గర్వంగా అనిపిస్తోంది. నా జీవితం, నా పర్సనల్ లైఫ్ గురించి బయట ఉన్న మీకేం తెలుసు? ఇది నా ఇన్‌స్టాగ్రామ్, నాకు నచ్చినవి నేను పోస్ట్ చేసుకుంటాను. నన్ను ప్రశ్నించడానికి మీరెవరు?" అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చింది. మరోవైపు రొటీన్ కథలకు భిన్నమైన ప్రాజెక్టులను ఎంచుకుంటున్న అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కల్యాణం' అనే చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు బద్రప్ప సారథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తరుణ్ భాస్కర్, నరేశ్, అఖిల్ ఉడ్డెమారి కీలక పాత్రలు పోషిస్తున్నారు. పర్సనల్ లైఫ్‌పై వచ్చిన వదంతులకు సూటిగా చెక్ పెట్టిన అనుపమ వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.



# ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

## నిరంతరాయంగా షూటింగ్ కోసం ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి-లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.



# కరుప్ప విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు

## జ్యోతికి సమయానికి ఆదుకుందన్న సూర్య



ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు. ఇక 'కరుప్పు' గురించి సూర్య మాట్లాడుతూ.. ఆర్.జే బాలాజీ ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండున్నర సంవత్సరాలు కష్టపడ్డారని అన్నారు. ఈ సినిమా విజయం చాలా మంది జీవితాలను మార్చేసిందని తెలిపారు. ఫైనాన్షియర్లు కూడా సహకరించారని వెల్లడించారు. సూర్య, త్రిష ప్రధానపాత్రల్లో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది.

# రామాయణపై అనుమానాలు ఉన్నాయి

## విడుదలకు ముందే చూపిస్తే మంచిది

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. ఢిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమార్ వివరించారు. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత తమకు కొన్ని విషయాల్లో అసంతృప్తి కలిగిందని ఆయన తెలిపారు. 'మేము ఈ సినిమాను స్వాగతిస్తున్నాం. లక్షలాది మంది ప్రజలు దీనిని చూడాలని కోరుకుంటున్నాం. రామ్‌లీలా కమిటీ సభ్యుల కోసం ఉచిత ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తాం. అయితే, ట్రైలర్ మాకు కొంత బాధ కలిగించింది. అందులో కొన్ని భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ముందు మాకు కచ్చితంగా చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వచ్చిన వ్యతిరేకత నేపథ్యంలో.. ఈసారి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 'రామాయణ' సినిమాలో కొన్ని సన్నివేశాలు/సంభాషణలు అభ్యంతరకరంగా ఉండే అవకాశం ఉందనే సమాచారం తమకు అందిందని, అందుకే ముందుగానే స్క్రీనింగ్ నిర్వహించి వాటిని తొలగించాలని కోరుతున్నట్లు చెప్పారు. ఒకవేళ తమ అభ్యర్థనను మేకర్స్ పట్టించుకోకుండా.. సినిమాలో అభ్యంతరకర అంశాలు ఉంటే థియేటర్‌లలో నిరసనలు చేపడుతామని అర్జున్ కుమార్ హెచ్చరించారు.

# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్

మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మిారీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా. 'రామాయణ' థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఈ శూర్పణఖ పాత్రను ఒక కొత్త కోణంలో, విశాలమైన మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొంది.



PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342